# "రేపు" చిరంజీవి

రేపు అనేది తలుచుకుంటే ఎంత మధురంగా ఉంది అవును నిజంగా రేపనేది నా జీవితంలో మరచిపోలేనిది

అప్పుడే భోజనంచేసి పడుకున్న నాకు ప్రక్క వాటాలో వినిపించే రేడియో రణగొణ ధ్వనులకి ఎదుర పట్టటం లేదు అది కాదు నాకు నిద్ర పట్టకపోవటానికి కారణం ఎక్సైట్‌మెంట్. ఆత్రుత రేపును తల్చుకుంటే


కులాలు వేరైనా పెద్దలు కాదన్నా, సంఘం అడ్డు పడినా అందరిని ఎదిరించి నిష్కల్మష ప్రేమకు ఎదురులేదు అనిపించుకొని తెల్లారితే ఇద్దరికి పెళ్ళవుతుంటే ఆ యువ జంటకు ఎంత మధురంగా ఉంటుంది 'రేపు'


రాత్రింబవళ్ళు కష్టపడి అమ్మా, నాన్న చదివించిన చదువుకు సార్థకత తెల్లారితే పేపరులో రాబోయే రిజల్ట్సును చూసుకోవాలనుకునే విద్యార్థికి ఎంత ప్రేమ "రేపం'టే

ఎన్నెన్నో ఆఫీసులచుట్టూ తిరిగి ఎన్నో 'నో వేకెన్సీ' బోర్డులు చూచిన నిరుద్యోగి ఆఖరి అవకాశం తెల్లవారితే అపాయింట్‌మెంటు ఆర్డరు వస్తున్నదని తెలిసిన నిరుద్యోగికి ఎంత ఇష్టం 'రేపు'

తీసుకున్న జీతం మొదటి వారంలోనే అయిపోగా మిగతా 3 వారాలు ఎలాగో అప్పులతో నెట్టుకొచ్చి చివరి రెండు రోజులు గంజినీళ్ళతో కాలం గడిపిన చిరుద్యోగికి రేపు వచ్చే జీతంమీద ఎంత మమకారం?

కాని-






# సామ్రాట్ 18:46:0

## మీ లేత మొక్కలకు కావలసిన పోషకాహారం!




- వర్షాధార ప్రాంతాలకోసం ఆదర్శవంతమైన, అత్యధిక పోషక పదార్థాలు గల ఎరువు
- ఎదిగే మొక్కకు నత్రజని, ఫాస్ఫేట్ అనే సరైన పోషక పదార్థాలను, సరైన పాళ్లలో అందిస్తుంది
- దీన్ని ఎరువు-విత్తనం గొర్రు ద్వారా సులభంగా వేయవచ్చు—ఆ విధంగా పంటకు పూర్తిగా అందుతుంది
- దీనిలో గల 18 శాతం నత్రజని అమోనియా రూపంలో ఉంటుంది—కనీసపు వర్షపాతంతో సైతం ఇది లేత మొక్కలకు అత్యవసరంగా కావలసిన పోషక శక్తినిచ్చి అవి తొందరగా, ఏపుగా ఎదిగేలా చేస్తుంది
- దీనిలో గల 46 శాతం ఫాస్ఫేట్ నీటిలో కరిగే రూపంలో ఉంటుంది—ఇది వేళ్లు బలంగా ఎదిగి లోతుగా వ్యాపించేలా చేస్తుంది అందుచేత మొక్క భూమి నుంచి మరింత ఎక్కువగా పోషక పదార్థాలనీ, తేమనీ పీల్చుకోగలుగుతుంది
- దీనిలో హెచ్చు పాలులో వుండే ఫాస్ఫేట్, చిక్కుడు జాతి పంటల్లో వేళ్ల బొడిపెలు (నాడ్యూల్స్) గాలి నుంచి హెచ్చు నత్రజని పీల్చుకొనేందుకు తోడ్పడుతుంది—అందుచేత మొక్కలు ఏపుగా, ఆరోగ్యంగా ఎదిగి, నాణ్యమైన దిగుబడి పుష్కలంగా ఇస్తాయి
- **సంతులితమైన ఎరువుల అత్యధిక దిగుబడికి హామీ. ● జువారి ఉచిత భూసార పరీక్ష సేవకోసం అడగండి.**

## జైకిసాన్ ఎరువులు

తెలివైన రైతులకు సుఖ సంపదల మార్గం.

**జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్** జైకిసాన్ భవన్, జువారినగర్ గోవా 403 726

**ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు:**
సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగ్‌పూర్, పుణే, ఇండోర్, ఆగ్రా, ఔరంగాబాద్, జువారినగర్

LINTAS ZUA P 153 2317 TL

ఇవేమీ నా ఆత్రుతకు, ఉత్సాహానికి, పెల్లుబికి వస్తున్న ఆనందానికి కారణాలు కావు

ఆ లెక్కకొస్తే నాకు నిన్నటిదాకా రేపంటే ఎంతో భయం, బాధ, నిర్లక్ష్యం, నిస్పృహ

నాకు ప్రేమించే తీరిక లేదు అవకాశం లేదు. డిగ్రీ వచ్చి దాదాపు 10 సం లయ్యింది గవర్నమెంటు ఉద్యోగంమీద ఆశ వదులుకుని 2 సం లు అయింది. ఈ పరిస్థితులలో రేపంటే భయంతో నే గడిపేవాడిని

'పెళ్ళీడుకొచ్చిన పెద్ద చెల్లెలికి పెళ్ళెలా చేయాలి?'

'నాన్న మిగిల్చి వెళ్ళిన అప్పులు ఎలా తీర్చాలి?'

'వంట చేస్తూ మంటలకు కాలిపోయిన అమ్మ కళ్ళు ఎలా బాగు చేయించాలి?'

ఈ సంసారాన్ని ఏ ఉద్యోగం లేకుండా ఎలా నెట్టుకురావాలి? అన్నీ ప్రశ్నలే అంతా అంధకారమే. అన్నీ భయాలతో నే ఇన్నాళ్ళూ ఎలాగో నెట్టుకొచ్చాను.

కాని ..

రేపు" నా ఆశాకిరణం

నా జీవిత ధ్యేయాలు రెండే రెండు. అవి-

అమ్మ కళ్ళు బాగు చేయించటం

చెల్లాయి పెళ్ళి చేయటం

వాటిని నెరవేర్చే రోజు 'రేపే'

ఒక్కసారి నా పెరిగిన గడ్డం నిమురుకున్నాను. బాధగా వారం రోజులనుండి పేపరు కూడా చూడటం లేదు ఉద్యోగాల వేటలో విసిగిపోయి-

వారం రోజులక్రితం

ఏదో చిన్న కంపెనీలో ఇంటర్వ్యూకి విజయవాడ వెళ్ళాను. మామూలుగానే ఏ ఉత్తరం, దక్షిణం లేని నాకు రాలేదు ఆ ఉద్యోగం కూడా. ఎలా వస్తుంది? రాజకీయాలకోసం పోటీలుపడి ప్రతి చిన్న సమస్యకూ బంద్‌లు, హర్తాళ్ళు చేయించే ఈ

# "రేపు"

అధికార, ప్రతిపక్షాలు నిరుద్యోగ నిర్మూలనకు ఒక చిన్న పథకం కూడా వేయనంతకాలం ఏ చదువుకున్నవాడికి ఉద్యోగం వస్తుందనే గ్యారంటీ లేదు.

కాళ్ళీడ్చుకుంటూ బస్టాండు వైపు బయలు దేరాను వెనుకనుంచి ఎవరో పిలిచినట్లయింది నా పరధ్యానంలో ఇక్కడ నన్ను పిలిచేవారు ఎవరులే అనుకొన్నాను కాని భుజంమీద చేయి పడగానే ఉలిక్కిపడి వెనుకకు తిరిగాను గుర్తు పట్టడం కొంచెం కష్టమయింది

"ఒరేయ్ ఇంకా నన్ను గుర్తుపట్టలేదా?" ఆశ్చర్యంగా అన్నాడు శేఖర్, నా చిన్ననాటి స్నేహితుడు

"ఎలా గుర్తుపట్టగలనురా? అప్పటికి, ఇప్పటికి ఎంతో మారిపోయావు ఇంతకీ ఏంచేస్తున్నావు?" అన్నాను దర్జాగా, ఠీవిగా ఉన్న అతనికేసి చూస్తూ

"ఇక్కడే ప్రాక్టీస్ పెట్టాను డాక్టర్‌గా, బాగానేఉంది నీ సంగతేమిటి?" అడిగాడు నిర్భాగ్య స్థితిలో ఉన్న నా దుస్తులకేసి చూస్తూ

నా పరిస్థితి వివరించటానికి నేను మొహమాట పడలేదు వాడి దగ్గర నాకా చనువుంది

'డోంట్‌వర్రీ బ్రదర్ నాకు తెలిసిన ఒక 'ఐ స్పెషలిస్ట్ అమెరికన్ డాక్టర్ వారం రోజుల తర్వాత విజయవాడ వస్తున్నారు అన్నీ నేను సిద్ధంచేసి ఉంచుతాను అయితే అతడు ఒక్కరోజు మాత్రమే విజయవాడలో ఉంటాడు ఆ రోజుకు అమ్మను తీసుకుని వచ్చెయి ఆపరేషన్ చేయిద్దాం" చెప్పాడు శేఖర్

"నాకు ఈ సహాయం చేయరా, నీ మేలు ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేను" అన్నాను కృతజ్ఞత, ఆనందంతో చెమ్మగిల్లిన కళ్ళు తుడుచుకొని వీడ్కోలు తీసుకుంటూ

అప్పటినుండి మా యింటిలో నిస్తబ్దత, నీరసం ఎగిరిపోయాయి మళ్ళీ మంచి రోజులు వచ్చినయి అనుకున్నాను విజయవాడ ప్రయాణం 'రేపే' అంటే మరి నా కెంత ఆనందం తల్లి రుణం తీర్చుకునే అవకాశం వస్తుందంటే ఏ కొడుక్కి మాత్రం ఆనందంగా ఉండదు

నా ఉత్సాహాన్ని చూసి అప్పుడప్పుడు "పిచ్చన్నయ్యా' అంటుంది నా చెల్లాయి

చెల్లాయి అంటే గుర్తొచ్చింది జీవితంలో రెండో ధ్యేయం నెరవేర్చేరోజు కూడా రేపే పది రోజులక్రితం చూసి వెళ్ళిన విజయవాడ పెళ్ళి కొడుకు తల్లిదండ్రులు కూడా రేపే రమ్మన్నారు ముహూర్తాలు పెట్టుకోవటానికి ఎన్నో సంబంధాలు చూసి వెళ్ళిపోయినా, పెళ్ళీడు వయస్సు దాటిపోతున్నా బాధ పడని నా చెల్లాయి కళ్ళల్లో ఎంతో ఆనందం చూశాను ఆ రోజు

ఎంత ఖర్చయినా, కష్టపడయినా ఈ సంబంధం ఖాయం చేయదల్చుకున్నాను వీళ్ళు అడిగిన పదివేల రూపాయల కోసం ఇల్లు తాకట్టు పెట్టాను పెళ్ళి సమయానికి యిస్తానన్నాడు శేఠ్‌గారు రేపు వెళ్ళి ముహూర్తాలు పెట్టుకోవాలి పెళ్ళివారు పెట్టిన ఆఖరి రోజు గడువు కూడా రేపే. లేకపోతే వేరే సంబంధం చూసుకుంటామని కబురు చేసారు

వారం రోజులనుండి అన్ని పనులతో తిరిగిన నాకు అలసటతో కళ్ళు మూతలు పడుతున్నాయి కాని వాటిస్థానే నా గుండెల్లో పెల్లుబికే ఉద్వేగం, ఎప్పుడు తెల్లవారుతుందా అనే ఆత్రుత నిద్ర కళ్ళను డామినేట్ చేస్తున్నాయి

మా ఊరు విజయవాడకు దాదాపు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న చిన్న కుగ్రామం ఉదయం 8 గంటలకు ఒకే ఒక బస్సుంది విజయవాడకు మళ్ళీ వేరే రవాణా సౌకర్యం లేదు విజయవాడ వెళ్ళాలంటే అందుకే అన్నీ సిద్ధం చేసుకున్నాము ఈ రాత్రికే

ఆలోచిస్తూ ఎప్పుడో నిద్రలోనికి జారుకున్నాను రేపు" మారబోయే నా భవిష్యత్తును తల్చుకుంటూ

రణగొణధ్వనులు, ఉదయం సుప్రభాతాలతో పక్కింటివాళ్ళ రేడియో చేస్తున్న మేలుకొలుపుతో ఉలిక్కిపడి లేచాను, అప్పుడే తెల్లారిందా అనే అదుర్దాతో

ప్రాంతీయ వార్తలు ప్రారంభమైనాయి యధాలాపంగా విన్నాను హడావిడిగా లేస్తూ-

అధిక ధరలకు నిరసనగా మొన్న ప్రతిపక్షాలవారు చేసిన బంద్‌కు ప్రతిగా ఈరోజు అధికారపార్టీవారు రాష్ట్రమంతటా "బంద్ తలపెట్టారు ముందు జాగ్రత్త చర్యగా రాష్ట్ర రోడ్ రవాణా సంస్థవారు బస్సు సర్వీసులన్నింటినీ రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేసారు '

కోటి ఆశలతో, మరెన్నో కోర్కెలతో లేచిన నేను నా (దేశ) నిర్భాగ్యస్థితిని తల్లికి, చెల్లికి చూపించలేక కుప్పకూలిపోయాను కళ్ళ వెంబడి ధారాపాతంగా నీళ్ళు కారే విషయం నాకు తెలియదు □

ఇటీవల కొత్త ఢిల్లీలో రాష్ట్రపతి జైల్‌సింగ్ డా. కరుణశ్రీని ఢిల్లీ ఆంధ్ర సంఘం స్వర్ణోత్సవాల సందర్భంగా సత్కరిస్తున్న దృశ్యం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును కూడా చిత్రంలో చూడవచ్చు

